Registered No. HSE/49. [Price : Rs.2.00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 18] AMARAVATI, MONDAY, 22nd NOVEMBER 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2021.

## L. A. BILL No. 18 of 2021.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH EDUCATION ACT, 1982.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows,-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Education (Amendment) Act, 2021. *Short title and Commencement.*

(2) It shall be deemed to have come into force with effect on and from the 6th August, 2021.

**2.** In the Andhra Pradesh Education Act, 1982, (hereinafter referred to as the Principal Act), in section 46, for sub-section (1), the following sub-section along with the proviso shall be substituted, namely,- *Amendment of section 46.*

"(1) Notwithstanding anything in this Chapter, the Government may, after such enquiry as they may deem fit, withhold, reduce or withdraw any grant payable to an educational institution having regard to the funds at the disposal of the Government or the conduct and efficiency and the financial condition of such institution or non-compliance of the rules/regulations/codes etc., in force, after giving an opportunity to the manager of the institution concerned of making a representation against such withholding, reduction or withdrawal of grant either gradually or in full: *Act No. 1 of 1982.*

Provided that enquiry shall be completed within two months and pending such enquiry, it shall be competent for the Government to suspend the grant for such period."

Repeal and saving of Ordinance No. 12 of 2021.

3. (1) the Andhra Pradesh Education (Amendment) Ordinance, 2021 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government has noticed that, in aided educational institutions, the percentage of admission in aided courses is gradually decreasing year on year and in fact, student enrollment is between 40-45% only in such institutions in the recent past though there has been significant improvement in student enrollment and standards in the Government Institutions. Also filling aided staff vacancies in such aided colleges and possible demands of unaided staff for regularization into aided posts lead to huge financial burden on the Government's exchequer. Additionally, it has been brought to the notice of the Government that few aided educational institutions could not run the courses because of very low enrollments and high operational expenses.

Further, it is observed that the student strength in the regular aided courses is far too less when compared to the self-financed market-oriented unaided courses offered by the same institution. This indicates that there is an under utilization of the available aided resources in the institutions while directly or indirectly poaching the students into unaided courses. Furthermore, there is no need to stress any further on effectively utilizing all the available resources in the educational institutions to achieve the objectives of the schemes namely "Amma Vodi" for continuing education, "Jagananna Vidya Deevena" and "Jagananna Vasathi Deevena" for free education and "Nadu-Nedu" for strengthening educational infrastructure.

In this regard, in order to achieve the desired results, it is required to amend the Act suitably to enable the Government for ensuring compliance of rules, regulations, grant-in-aid code etc. by the managements in running the aided educational institutions efficiently by effectively utilizing all the available resources.

Accordingly, Government have taken a decision to amend the Andhra Pradesh Education Act, 1982.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Education (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No.12 of 2021) was promulgated by the Governor on the 4th August, 2021 which has been published in the Andhra Pradesh Gazette on the 6th August 2021 (A.P. Ordinance No.12 of 2021).

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decisions.

**DR. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Education (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**DR. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2021, నవంబరు నెల, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2021లోని 18వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 2021, ఆగష్టు 6వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982 (ఇందు ఇటుపిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 46వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)కు బదులుగా వినాయింపుతో సహా ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును ఉంచవలెను, అదేదనగా:- 46వ పరిచ్ఛేదమునకు సవరణ. 1982లోని 1వ చట్టము.

"(1) ఈ అధ్యాయములో ఏమి ఉన్నప్పటికినీ, ప్రభుత్వము తాము సముచితమని భావించిన అట్టి విచారణ తరువాత, నిధుల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక విద్యా సంస్థకు ప్రభుత్వం చెల్లించవలసిన ఏదేని గ్రాంటును నిలిపివేయవచ్చును, తగ్గించవచ్చును లేదా ఉపసంహరించవచ్చును లేదా అట్టి సంస్థ నిర్వహణ మరియు సామర్ధ్యము మరియు ఆర్థిక స్థితి లేదా అమలులో ఉన్న నియమములు/వినియమములు/స్మృతులు మొదలైన వాటిని పాటించనందుకు వాటిపై విజ్ఞాపన చేసుకునేందుకు సంబంధిత సంస్థ యొక్క మేనేజరుకు ఒక అవకాశం ఇచ్చిన తరువాత క్రమక్రమంగా గాని లేదా పూర్తిగా గాని గ్రాంటును నిలిపివేయవచ్చును, తగ్గించవచ్చును లేదా ఉపసంహరించవచ్చును.

అయితే, విచారణను రెండు మాసములలో పూర్తిచేయవలెను. మరియు అట్టి విచారణ పెండింగ్‌లో ఉన్నప్పుడు, అట్టి కాలావధికి గ్రాంటును తాత్కాలికంగా నిలిపివేయుటకు ప్రభుత్వం అధికారం కలిగివుండును."

3. (1) ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) అధ్యాదేశము, 2021 ఇందుమూలముగా రద్దు చేయబడినది. 2021లోని 12వ అధ్యాదేశము యొక్క రద్దు మరియు వ్యావృత్తులు.

(2) ఆ విధంగా రద్దు చేయబడినప్పటికీ, సదరు అధ్యాదేశము క్రింద ఏదైనా చేసిన లేక ఏదేని చర్య తీసుకున్నప్పటికీ, ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నట్లుగా భావించబడవలెను.

## ఉద్దేశాలు-కారణాలు

ఎయిడెడ్ విద్యా సంస్థలలో, ఎయిడెడ్ కోర్సుల ప్రవేశ శాతం, సంవత్సర, సంవత్సరానికి క్రమక్రమంగా క్షీణిస్తున్నదని, విద్యార్థుల నమోదు యదార్థంగా 40-45 శాతం మధ్య మాత్రమే ఉన్నదని ప్రభుత్వం గమనించింది. అట్టి ప్రభుత్వ సంస్థలలో గడచిన ఇటీవల కాలంలో విద్యార్థుల పేరు నమోదు మరియు ప్రమాణాలలో గణనీయమైన మెరుగుదల ఉన్నది. అట్టి ఎయిడెడ్ కళాశాలలలో, ఎయిడెడ్ సిబ్బంది ఖాళీల భర్తీ మరియు అన్ ఎయిడెడ్ సిబ్బందిని ఎయిడెడ్ పోస్టులలో క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌ల వలన ప్రభుత్వ ఖజానాపై అధిక ఆర్థికభారం పడనున్నది. అంతేకాకుండా, విద్యార్థుల నమోదులు చాలా తక్కువగా ఉండటం మరియు అధిక నిర్వహణ వ్యయం కారణంగా కొన్ని ఎయిడెడ్ విద్యా సంస్థలు కోర్సులను నిర్వహించలేక పోతున్నాయని ప్రభుత్వం గమనించింది.

అంతేకాక, సదరు విద్యాసంస్థ అందిస్తున్న స్వయం ఆర్థిక సహాయ మార్కెట్ ఆధారిత అన్ ఎయిడెడ్ కోర్సులతో పోల్చినపుడు, రెగ్యులర్ ఎయిడెడ్ కోర్సులలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నదని పరిశీలించడమయింది. సంస్థలో అందుబాటులో ఉన్న ఎయిడెడ్ వనరులను తక్కువగా వినియోగించుకొని విద్యార్థులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా, అన్ ఎయిడెడ్ కోర్సులలోకి అసంబద్ధంగా ప్రవేశిస్తున్నారని ఇది సూచిస్తున్నది. ఇంకనూ, విద్యను కొనసాగించడానికి "అమ్మఒడి", ఉచిత విద్య కోసం, "జగనన్న విద్యాదీవెన" మరియు "జగనన్న వసతి దీవెన" మరియు విద్యాపరమైన మౌలిక సౌకర్యాలను పటిష్టపరచడానికి "నాడు-నేడు" పథకాల లక్ష్యాలను సాధించడానికి అందుబాటులో ఉన్న అన్ని వనరులను విద్యా సంస్థలలో పూర్తిస్థాయిలో వినియోగించవలసిన ఆవశ్యకత గురించి ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదు.

ఈ విషయంలో, ఆశించిన లక్ష్యాలను సాధించుటకుగాను, గ్రాంటును క్రమంగా ఉపసంహరించుకోవడానికి ప్రభుత్వానికి వీలు కల్పించడానికి మరియు ఏదేని నిబంధనను పాటించని సందర్భములో గ్రాంటును తాత్కాలికంగా నిలిపివేయడానికి ప్రభుత్వానికి ప్రాధికారమీయడానికి కూడా ఈ చట్టమును సవరించవలసిన అవసరమున్నది.

తదనుసారంగా ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982ను సవరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, సమావేశములో లేనందున, మరియు పై నిర్ణయమును వెంటనే అమలుచేయవలెనని నిర్ణయించినందున మాన్యశ్రీ గవర్నరు 4 ఆగష్టు, 2021వ తేదీన జారీచేసిన ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 12వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 6 ఆగష్టు, 2021వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడం జరిగింది (2021లోని 12వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము).

ఈ బిల్లు, పైన పేర్కొనిన లక్ష్యములను సాధించుటకు మరియు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

**డా. ఆదిమూలపు సురేష్**

విద్యాశాఖ మంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.